


## రాత్రి

నేను రాత్రిని. వెలుగును గర్భాన ధరించడం తెలుసుకాని, వెలుగుతో వైర మున్నట్టు ఎప్పుడూ దాని ముఖం చూడడం ఎరుగనిదానిని. నిజంగా చూడడం లేదంటే అది నిజం మాత్రం కాదు. ఎప్పుడూ చూస్తూనే ఉంటున్నా నన్నా నిజం కాదు. సత్యా సత్యాల మధ్య ఇదో దాగుడుమూతలాట. ఇది అర్ధమయ్యేలా చెప్పడం అంత సులువు కాదు.

ఆడది రాత్రి అయితే, మగవాడు పగలు. రాత్రి లేకపోతే పగలు లేదు. పగలు లేకపోతే రాత్రి లేదు. రెండూ లేకుండా లోకం లేదు. సృష్టిలో ఇదో వింత!

వింతల్లో వింతలా ఒక గొప్ప వింత ఆడది. ఆమె అణువణువూ వింతే మరి. నేనుకూడా అటువంటి ఆడదాన్ని. ఆడదాని కెన్నో సంగతులు ఉండవచ్చు. అవి బాహాటంగా విప్పి చెప్పటమే ఒక గొప్ప సమస్య. పరిష్కారం ఏదన్నది ముఖ్యంకాదు గాని, ఒకవేళ ఏదైనా ఘటన హృదయంలో దాచుకోవాలంటే అది అనుక్షణం ముల్లులా ఎలా మెదులుతుందో, అదెంత ప్రళయం రేపుతుందో అనుభవానికే తెలుసు మరి.

గుండె భయంతో, బాధతో, సిగ్గుతో, జుగుప్సతో వణికిపోతూంది.

రాధాకృష్ణ—

రాధాకృష్ణకు నా వయస్సే ఉండవచ్చు, నాకంటే పెద్దో సరిగ్గా చెప్పడం కష్టం.

అతనిది అదేదో వూరు. మొత్తంమీద అది దూరంలోనే ఉంది. అతని వివరాలు నాకు పెద్దంత తెలియవు. తెలుసుకోవాలన్నా అవకాశాలు తక్కువ.

ఎందుకంటే, అతను మా వూళ్ళో కొత్తగా తెరిచిన బాంకులో ఉద్యోగి. అతను ఒక్కడూ మా ఇంట్లో ఒక పక్క గదిలో అద్దెకు ఉంటున్నాడు. పొద్దున్న పకా పిల్లల గొడవలో నేను ఉండగా అత నెప్పుడు కాలకృత్యాలు తీర్చుకుని బాంకుకు వెళ్ళిపోతాడో తెలియదు. మళ్ళీ సాయంత్రం వస్తే వస్తాడు. లేదా రాత్రి అతని గది తలుపులు తీసిన శబ్దం ఖచ్చితంగా వినబడుతుంది కనక అప్పుడే అతను వచ్చినట్టు గమనిస్తాను.

రాధాకృష్ణను ప్రత్యేకించి పట్టి పట్టి చూడ లేదు గాని, అతను మా ఇంట్లో సంవత్సరం నుంచి ఉంటున్నాడు కనక చాలాసార్లు చూశాను.

అతను అందమైన వాడే ననిపించింది. పట్టి అందమైన వాడే కాదు. మా ఆయన కంటే అందమైనవాడు.

మా ఆయన సంగతి ఎందుకో చెప్పాలనిపిస్తోంది. సిగ్గుగా ఉన్నా చెప్పక తప్పదు.

మా ఆయన ఎవరో కాదు. మొదట్లో ఆయన మా అక్కగారి భర్త. అయితే, మా అక్క పోయిన తరవాత అందరి కళ్ళూ నా మీద పడ్డాయి. 'బావా, బావా!' అంటూ తిరిగే నాకు ఆ బావనే కట్టబెట్టాలని ఇంట్లో ప్రయత్నాలు జరిగాయి.

అక్క వదిలిపోయిన పిల్లలతో, సంసారంతో నాకు పరిచయం లేకపోలేదు. ఆ పరిచయం అలా అలా ముదిరిపోయి తిరిగి ఆ రంగంలోకి నేనే ప్రవేశించవలసి వచ్చేసరికి రాతి బొమ్మనై పోయాను. ఆలోచించే శక్తి నశించిపోయింది. జీవితంలో అనుకున్నవీ, పెంచుకున్న కోరికలూ మటుమాయమై పోయాయి.

ఎక్కువ మార్కులతో పాసై కాలేజీలో చేరడానికి సిద్ధంగా ఉన్న నాకు పెద్ద ఆటంకం వచ్చింది.

జి. నరసింహమూర్తి

అక్క పోయినందున బెంగ పట్టిన నాన్న నిద్రలోనే కాలధర్మం చేశారు. ఆయన మరణం నా బతుకులో ఒక కొత్త చరణం!

అక్క పిల్లలిద్దరూ మా ఇంట్లో ఉంటున్నారు. వాళ్ళకు అన్నీ సమకూర్చడం నేనే. బావమాత్రం ఏదో వ్యాపారం అంటూ తన వ్యాపకంలో నిమగ్నుడయ్యాడు.

# తెల్ల మచ్చల వైద్యం

## వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి



తెల్ల మచ్చల నుండి విముక్తి పొందిన వేలకొలది రోగులు నుండి ప్రశంసలు అందినవి. కాని వారు ప్రశంసలు పొందటానికి కారణం ఏమిటంటే ట్రీట్‌మెంట్ మొదలవ్వగానే మచ్చల యొక్క రంగు మారి పోవటం మొదలవుతుంది. మరియు క్రమంగా చర్మం యొక్క రంగు వస్తూ ఉంటుంది. ఒక్కసారి సేవించిన తరువాత అది ఎంత బాగా తీసివేస్తుందో చూడండి. నిరాశ చెందిన వేలకొలది రోగులు ఈ వేరు జబ్బు నుండి విముక్తి పొందారు ఇంకా పొందుతూ ఉన్నారు. ప్రచారం కోసం ఒక ప్యాకెట్ మందును ఉచితంగా ఇస్తూ ఉన్నాం. మీరు అనేక విధాలుగా నిరాశ చెంది ఉంటారు ఒక్కసారి వాడి చూడండి ఎక్కడెక్కడ మచ్చలున్నాయో ఎంత పెద్దవో లేదా ఎన్ని రోజుల నుండి ఉన్నాయో మొదలయిన వివరాలను వ్రాయండి.

ఈ వైద్యం కోసం మందును ఎవరైనా చేయవచ్చును విశ్వసనీయమైన ఫలితాన్ని చూచి మొదలెట్టండి. BHARAT AYURVEDASHRAM P. O. KATRI SARAI (GAYA)



## మీ అబ్బాయి వయస్సు 10-12 సం॥ల మధ్య నున్నదా ?

మీ అబ్బాయి వయస్సు 2 జులై 1981 నాటికి 10—12 సం॥లు ఉండి, 5, 6, 7 తరగతులు చదువుచున్నాడా? అయితే మీ బాలురకు క్రమశిక్షణ, ఉజ్జ్వల భవిష్యత్తు కావాలను కొంటే వెంటనే "కోరుకొండ సైనిక్ స్కూల్" ఎంట్రన్స్‌లో చేర్చండి.

* విజయవాడ స్కూల్స్‌లో చదువుచున్న వారి స్కూలు సమయములకు ఎట్టి ఆటంకము లేకుండా శిక్షణ పొందవచ్చును.

S.S.C., MATRIC, Jr. INTER, Sr. INTER, Andhra B.A., B.Com. I, II, III సం॥లకు కోచింగ్ గలదు.

* B.Com. B.A., సం॥లో పూర్తి చేయుటకు S.S.C Pass అయినవారు, మరియు 02 సం॥లు నిండిన ప్రతివారు డైరెక్టుగా B.A., B.Com. చదువుటకు అర్హులే.

Prospectus Rs. 5/- M.O.

## విజయశాంతి ట్యుటోరియల్స్

డా॥ కృష్ణకుమారి హాస్పటల్ రోడ్, సూర్యారావుపేట

విజయవాడ-2



★ గ్రామీణ పురోభివృద్ధి ప్రధాన విషయంగా....

★ విదేశీ భావ దాస్యులు విలన్లుగా........

★ వాస్తవ చిత్రణలు విశిష్టతలుగా............

సంచలనాత్మక నవలా రచయిత

**శ్రీ చివుకుల పురుషోత్తం**

రచించిన నవరసభరిత నవల

# మేలుకొలుపు

**ఆగష్టు 30 వ తేదీ సంచిక నుండి**

తెలుగు వార పత్రికలో

ధారావాహికంగా ప్రచురింపబడగలదు.

★ నేడే మీ స్థానిక ఏజెంటు వద్ద మీ కాపీ రిజర్వు చేసుకొనండి.

★ లేదా నేరుగా చందాదారులు కండి. సంవత్సర చందా రూ. 40/-

మేనేజరు, జాగృతి వార పత్రిక,

బకింగ్‌హాంపేట - విజయవాడ-520 002.


పోనీ, ఆలాగయినా ఆ దుఃఖాన్ని మరిచిపోతే మంచిదని బావ నెవరూ ఇబ్బంది పెట్టలేదు.

ఈ గొడవల్లో నేను కాలేజీకి వెళ్ళకుండా రెండు సంవత్సరాలు ఇంటి దగ్గరే గడిపాను. అప్పటికే నాకు పుస్తకాల పిచ్చి ఎక్కువగా ఉన్నందువల్ల దగ్గరలో ఉన్న లైబ్రరీలోంచి పుస్తకాలు తెచ్చుకుని తెగ చదవడం ప్రారంభించాను. దానితో క్రమేపీ నాకు సాహిత్యం మీద విశేషమైన శ్రద్ధాసక్తులు కలిగాయి. అది చాలా దూరం పోయింది. పెద్ద పెద్ద రచయితల పుస్తకాలన్నీ అర్థమయినా, కాకపోయినా తప్పనిసరిగా చదవడం ప్రారంభించాను. కేవలం ఆ పేరున్న రచయితల పుస్తకాలు చదవాలన్న కోరిక. ఆ కోరిక బలీయమై రచనలు నా వూహలకు శక్తి కలిగించడంతో, ఆ పెంచుకున్న శక్తితో మరెన్నో మంచి పుస్తకాలు చదువుతూ ముందుకు పోయాను.

మొదట్లో నామమాత్రానికి చదివి వదిలేసిన పుస్తకాల్ని తరవాత మళ్ళీ చదివితే అందులో గల పస అర్థమయి పోయేది. తొలుత శరత్ రచనలు అర్థం కాక అవస్థ పడ్డాను. ఏదో చదివానన్నట్టు చదివిన శరత్ నవలలు మళ్ళీ చదివితే నాకు అందులో గల ఔన్నత్యం తెలిసి పరమానందమయ్యేది. అయినా, తెలిసింది తక్కువే. నా మటుకు నాకు ఏదో కొంత తెలిసిందన్న తృప్తి.

అక్క పోవడంతో అక్క పిల్లలకు స్నేహితురాలి నయ్యాను. వాళ్ళుకూడా నాకు మంచి స్నేహితులు.

పరశు కొడుకు. సవత కూతురు.

వీళ్ళిద్దరూ అక్కయ్య పిల్లలు. వీళ్ళ చదువుల్లో, ఆటపాటల్లో, సంరక్షణలో నా పాత్ర చాలా ఎక్కువై పోయింది. నేను లేకపోతే వాళ్ళు ఉండలేరు. వాళ్ళు లేకపోతే నేనూ అంతే.

అప్పటికే పరశు ఆరవ తరగతిలో ఉన్నాడు. సవత నాలుగులో ఉంది.

బావ అప్పుడప్పుడూ వస్తూ పోతున్నాడు. మామూలుగానే మాట్లాడేవాన్ని.

నా పెళ్ళి గొడవ పుండులా రేగింది. అమ్మకు ఆందోళన ప్రారంభమైంది. రభస ఏమంటే, నాకు పెళ్ళి చెయ్యాలి. అది చేయడానికి మగదిక్కు పోయింది. ఇక అమ్మ మీద బాధ్యత ఉంది. బంధువు అంతగా రాసుకు పూసుకు తిరిగేవాళ్ళు కారు. అంటే అంటనట్టు అవసరం అయిపోగానే చేతులు కడుక్కు పోయే మనుషులు. ఇంట్లో అమ్మ నా పెళ్ళికోసం పడుతున్న తపన చూస్తుంటే నేను సృష్టించుకున్న నాయకులందరూ మట్టి బొమ్మల్లా కరిగిపోయారు. నా కిటువంటి భర్త దొరికితే బాగుండును కదా అని చాలాసార్లు అనుకున్నాను. కాని, అవన్నీ గాలిలో కొట్టుకుపోయాయి. నా నాయకుని స్థానంలో బావన నిలుపుకోవలసి వచ్చింది. బావ బావే! మగవాడు. డబ్బున్నవాడు. కాని, రెండవ పెళ్ళి వాడనే న్యూనత తప్ప మరేం లేదు. ఆడది రెండవ పెళ్ళి దయితే మొదట పెళ్ళి మగవాడి కెంత ఈసడింపుగా ఉంటుంది! నాకూ అంతే మరి! అయినా ఏం చెయ్యను? ఆడదాన్ని కనక అటువంటి ప్రసంగాలు చెయ్యను. అక్క మీద ఉన్న స్నేహ భావాన్ని తరిచి తరిచి చూసుకోగా, అందులో ఒక రకమైన తీ కుదనం కనిపించింది. ఆ తీయదనానికి కాస్త ప్రేమభావం తగిలించుకుంటే భర్త మనఃభావులా తయారవు తాడు. కన్నె పిల్లకు అంతకంటే ఏమిటి? వట్టి

ఆలోచనలతోనే బతికితే అందులో మాధుర్యంకంటే చేదే ఎక్కువ తగులుతుంది. కన్నె కోరికల కింద నలిగే కామం జీవించాలంటే జీవితంతో రాజీపడి నిర్భయంగా తాళి కట్టించుకోవాలి.

ఒక శుభ ఘడియనో, అశుభ ఘడియనో బావకూ నాకూ పెళ్ళి అయింది.

శోభనం గదిలో ప్రవేశించబోతూంటే పరశూ, నవతా — "నాన్నగారికీ, పిన్నికీ పెళ్ళయిందే!" అంటూ నవ్వుతున్నారు.

అది వాళ్ళకు తెలిసీ తెలియని వయస్సు.

తమ తల్లిని కాకపోయినా, తల్లిలాంటి నేను వాళ్ళ నాన్నతో తొలి రాత్రి గడపవలసి వచ్చినప్పుడు పిల్లలలా అన్నందుకు నా మనస్సు చివుక్కుమంది.

ఎవరో వాళ్ళను మందలించి పక్క గదిలోకి తొక్కుపోయారు.

నన్నుమాత్రం బావ గదిలోకి తోసి తలుపులు మూశారు.

అలా తలుపులు మూయబడ్డంతో నా బతుకు తలుపులు తెరవబడ్డాయి.

## పగలు

నేను పగలును. అయినా, ఒక్కోసారి ఆకసంలో చంద్రుణ్ణి చూడడం తప్పదు. నాకూ, రాత్రికీ వైరం ఉండకపోయినా, వైరులలా తప్పించుకు పోతాం.

నేను మగవాణ్ణి. రాత్రిని తప్పించుకుని తిరిగే పగలును. అయితే రాత్రి ఎవరు? ఆమె నేను అద్దెకుంటున్న ఇంటి యజమాని భార్య.

సీత!

సీతకు వయస్సుగా మించిన పిల్లలంటే తరువాత తెలిసింది — వాళ్ళిద్దరూ ఇంటాయన మొదటి భార్య పిల్లలని. కానీ నేను ఆ ఇంట్లో అద్దెగు ప్రవేశించే సరికి ఆమె కడుపున కలిగిన పిల్లలు ఇద్దరు.

పిల్లలున్న కొంపలో అద్దెకు ఒకణ్ణి ఉండటం మంచి కాలక్షేపమే గాని, వాళ్ళు ఒక్కోసారి గదిలోకి వచ్చి తిష్ఠవేస్తూ నా కాగితాలూ, నేను భద్రంగా దాచుకునేవీ కెలుకుతూంటే ఓపటుక వారించలేక నానా అవస్థలూ పడిపోయాను. వాళ్ళ అమ్మా, నాన్నా ఎంత కాదన్నా నా రూమ్‌లోనే ఉండేవాళ్ళు. వాళ్ళలో మంచి గుణం ఏ ఒక్కటయినా వీళ్ళ కబ్బుతుందని అనుకునే వాణ్ణి చాలాసార్లు. పిల్లలెప్పుడూ కోతులే. తోక లేని కోతులు.

పెద్దబ్బాయి పక్క పట్నంలో కాలేజీ చదువులో చేరాడు. అమ్మాయి మామ్మకి సహాయంగా ఉంటూ అక్కడే చదువుకుంటుందట. ఇక్కడ ఇద్దరు పిల్లలతో ఇంటాయనా, అతని భార్య సీతా. అంతే.

రాత్రులు పిల్లల్ని ఇంటాయన భలే చిత్రంగా తిట్టేవాడు. ఆమె — అంటే సీతగారు—కూడా వాళ్ళను లాలిస్తూ, జోలలు పాడుతూ మధ్య మధ్య తిడుతూంటే వాళ్ళ సంసారం అంతా నా కళ్ళఎదుట ఉన్నట్టు అనిపించేది. వాళ్ళకూ, నాకూ మధ్య అడ్డు ఒక గోడ. అంతకంటే మరేమీ లేదు. వాళ్ళ గుసగుసలూ, చిన్ని చిన్ని కలహాలూ ఎంత కూడదనుకున్నా నా చెవుల్లో వచ్చి పడుతూంటే నేనేం చెయ్యడం? సంస్కారం ఉంది. కానీ, ఇంద్రియాల్ని

### ... స్తే ...

మింటి చుక్క ఇంటికొస్తే
నీటిచుక్క కంటికొస్తే
ఇంద్రధనువు అనుభూతి
ఆర్ద్రతయే శివవిభూతి
తెర తారే తరలివస్తే
జలతారే మెరిస్తే
ఆకర్షణ ఆ క్షణం
సౌందర్యం వీక్షణం

పనసపిక్క వంటికిసే
సొంటిపిక్క తొడకొస్తే
జిహ్వకేమొ రుచి కలుగు
జిల్లార్చే ఒక మూలుగు

కలంకారి సిరావసే
కలంకారీ రాసిపోస్తే
కాగితాని కొక డాగు
కావలసినంత డాబు

గద్దెమనిషి గడ్డి తింటె
గొడ్డతిండి గొడ్డుబోతి
పచ్చదనం కలుషితం
పాలనలో అనుచితం

తిరిగి ఎన్నిక లెదురయితే
ప్రజ ఎదురు తిరిగినటయితే
ప్రజాస్వామ్య మున్నట్లు
ప్రజాశక్తి గెలిచినటు

- సుధామ

బంధించగలిగే శక్తి నాకు లేదు.

ఆ ఇంట్లో అద్దెకు ఉండగా సీతగారితో ఏ నాలుగైదు సార్లో మాట్లాడి ఉండవచ్చు. అదైనా మా ఆఫీసు ప్యూను నేను లేనప్పుడు వచ్చి ఉత్తరం నా కివ్వమని ఇచ్చి వెళ్ళినప్పుడు. తక్కిన సమయాలు పిల్లల్ని పిలవడం వల్ల వాళ్ళు ఆకతాయితనంతో ప్రవర్తించినప్పుడు వాళ్ళను మందలిస్తున్నప్పుడు. 'ఏమండీ, అవునండి, సరేనండి, అలాగేనండి' అని మాత్రమే. అంతకంటే పెద్ద పదం సాగలేదు.

అయితే, ఆమెను కాస్త దగ్గరలో చూసింది మాత్రం ఒక్కసారే. ప్యూను నా కివ్వమని ఇచ్చిన ఉత్తరం నా కిచ్చినప్పుడు. ఆమె కళ్ళలోకి చూడడం జరగలేదు. ఆమె నా కిస్తున్న ఉత్తరం మీదే నా ధ్యానం.

అప్పుడు లీలగా, తరవాత నే నొకసారి అనుకున్నదల్లా, త్వరగా ఇద్దరు బిడ్డలు కలిగినా వయస్సు మాత్రం నా కంటే తక్కువే ఉంటుందని. అంత కంటే నే నామె గురించి ఏ విధమైన అభిప్రాయమూ అనవసరంగా పెంచుకోలేదు. ఆమె గొంతు బాగా పరిచితం. ఆమె నిత్య కృత్యాలు కూడా పరిచితాలే. అయితే, ఆమె తన సంసారంలో బాధ్యతాయుతమైన ఉద్యోగం చేస్తూంటే, నేను బాంకులో.

ఆమె పరాయి మనుషుల ఎదుట పడే మనిషి కాదు. ఒకవేళ అంతగా వీధిలోకి రావలసి వస్తే, ఎవరూ లేకుండా చూసి వచ్చేది. ఎవరి ఎదుట అయినా పడవలసి వస్తే నిండుగా పమిట కప్పుకుని, మూర్తీభవించిన స్త్రీత్వంలా ఉండేది. ఆమెలో ఒక ప్రత్యేకత. అందుకే ఆమె అంటే నాకు గౌరవ భావం. అలాగే ఎందుకో నా ఎద పొరల అడుగున రవ్వంత ప్రేమభావం.

ఎందుకు?

ఆమె నా వయస్సుది కావడం వల్లనా?

నేను బ్రహ్మచారిని కావడం వల్లనా?

లేక ఆమె రెండవ పెళ్ళివానితో ఏం సుఖం అనుభవిస్తుంది అన్న జాలివల్లనా? ఏది ఏమైనా ఆమె నాకు సీతగారే. ఆమెను గౌరవిస్తేనే మంచిది. అప్పుడే గుండెలో రేగే ఫెళఫెళలు తగ్గుతాయి. తమాయించుకుని, రేగుతున్న జ్వాలల్ని ఆర్పుకుంటున్నాను.

వాళ్ళ ఇంట్లో పరోక్షంగా నేనుకూడా ఒక సభ్యుడులా చలామణీ అవుతున్నాను.

ఇంతలో ఏదో అర్జంటు పని ఉందని ఇంటి దగ్గరి నుంచి ఉత్తరం వస్తే నాలుగు రోజులు సెలవు పెట్టి వెళ్ళాను. వెళ్ళేప్పుడు ఇంటాయనతోకూడా చెప్పాను, ఇలా సెలవులో వెళ్ళుతున్నట్టు.

"మళ్ళీ ఎప్పుడు వస్తారు?" ఆయన అడిగారు.

నాలుగవ రోజు సోమవారం వస్తుంది కనక "సోమవారం సాయంత్రానికి వస్తానండి" అన్నాను.

ఇంటికి వెళ్ళేసరికి అదేం పెద్ద గొడవ కాదు. అది అయిన తరవాత అక్కడ ఉండ బుద్ధి కాలేదు. సోమవారం సాయంత్రానికి వెళ్ళితే చాలు. అయినా, ఆదివారం మధ్యాహ్నమే మా వూళ్ళో బస్సెక్కాను.

బుర్రలో ఏమీ ఆలోచనలు లేవు. అంతా శూన్యం. బస్సు ప్రయాణం బాగానే ఉంది, అది ఎక్స్‌ప్రెస్ బస్సు కనక. చీకటి పడే వేళకు బస్సు స్టాండులో దిగాను. అక్కడి నుండి నా రూమ్ ఒక ఫర్లాంగు దూరం కనక తిన్నగా రూముకి నడిచాను.

ఇంట్లో ఏమీ సందడి లేదు. ఎవరి మాటలూ వినబడటం లేదు. అప్పుడు నాకు జ్ఞాపకం వచ్చింది. సాధారణంగా ఆదివారం సాయంత్రం ఇంటి వారంతా దగ్గరలో ఉన్న రామాలయానికి వెళ్ళుతూంటారు కదా అని!


నా రూమ్ తలుపు తీసే వ్యవధి లేక బ్రీఫ్‌కేస్ రూమ్ ఎదుట మెట్ల మీద వదిలి పక్కనున్న చిన్ని క్రగేటు తీసి ప్రహరీలోనికి నడిచాను, బాత్‌రూమ్‌కు వెళ్ళేందుకు.

దొడ్డి వేపు ప్రహరీ లోపలకూడా ఆ సమయంలో ఎవరూ లేరు.

కిచెన్ పక్కకు పడిస్తే బాత్‌రూమ్. అలా అటు గబ గబా తల వంచుకుని నడిచేసరికి సరిగ్గా నా ఎదట సీత! కాదు, సీతగారు.

ఆమె బాత్‌రూమ్ వెలుపలనే ఉంది. ఆమె పక్క నీళ్ళ బకెట్. ఆమె చేతిలో చెంబు. ఆమె శరీరం

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్)లిమిటెడ్
మదరాసు-17.

మీకు బేబి/బాబు కా  లా

ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహా లచే సంతానవతులయి ఇచ్చిన యోగ్యతాపత్రములు కలవు. స్త్రీ పురుష వంధ్యాదోషనివారణ నిపుణులు  ఉచిత వివరములకు
శ్రీ నాగార్జునమూలికకుటీరం
రైల్వే సేషన్‌వద్ద, రామాలయం వీధి,
తెనాలి - 2

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విలేపనముతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరముతేదు!

శీళ్ళతో తడఖడం వల్ల పై నుంచి పడుతున్న ఎలెక్ట్రిక్ బల్బు కాంతిలో మెరుస్తూంది.

ఆమె ఎదురుగా, బాగా సన్నిహితంగా నేను. అచేతనంగా అలా బొమ్మలా ఆమె.

జీవంలేని శిల్పాలకు సహితం కళాకారుడు మానం కాపాడడానికి అర గజం బట్ట వేలాడగడతాడు. కాని, జీవమున్న సీత ఆ సమయంలో. . .

ఎవరూ ఇంట్లో లేరనీ, ఎవరూ రారనీ ఆమె ధీమా కాబోలు. కాని, నా కళ్ళలోనే ఆమె ఎందుకు పడాలి?

ఇద్దరమూ కంగారుపడ్డాం. నేను చ్రరున వెనక్కి తిరిగాను. గబ గబా వచ్చి, గది తలుపు తీసుకుని లోన పడిపోయాను.నా ఒళ్ళంతాకంగారెత్తిపోయింది. చెమట్లు పోశాయి. ఏం చేస్తున్నానో, తరవాత ఆ షాక్ నుంచి ఎలా తేరుకోవాలో తెలియదు.

ఆ ఘడియ—సీతగారు నా ఎదుట అలా నిలిచిన ఘడియ నేమనాలి? ఏమనాలి?

ఆమె పవిత్రమైనది. పరాయి పురుషుడు కళ్ళలో అలా పడడంతో ఆమె మనస్సెంత విలపిస్తూందో! నా ఉనికి ఆ పరిసరాల్లో ఎంత భయంకరంగా ఆమె తలుస్తూందో! ఆమె సంసార జీవితంలో ఆ ఘటన ఎలా పరిణమిస్తుందో!

కనక...

## రాత్రి

కనక మరునాటి నుంచీ రాధాకృష్ణలో ఏదో పెద్ద మార్పు. అతణ్ణి కన్నెత్తి చూడకుండానే అర్థం చేసుకోవచ్చు. నే నంటే దూరంగా తప్పుకు పోతున్నాడు. నేను బయట కనిపించేసరికి అతను లోనికి వెళ్ళి పోతున్నాడు. అలాగే నేనూను. మా ఇద్దరి చేష్టల్లో వచ్చిన మార్పు మా ఇద్దరికీ బాగా తెలుసు.

అతను మా వారితో ముభావంగా ఉంటున్నారు. పిల్లల్ని దూరంగా ఉంచుతున్నారు.

అతని కళ్ళలో పడాలంటే నా ఒళ్ళంతా కంపించి పోతుంది. అది నాలో దాగిన కామమా? భయమా? సిగ్గా? దీనిని జయించడ మెలా?

ఆ చిన్ని పరిధిలో ఎంత ప్రళయం దాగి ఉందో ఎవరికి తెలుసు? నే నే పనిమీదా మనస్సు లగ్నం చె య్యలేక పతమతమై పోతున్నాను. ఆడది నగ్నంగా పరాయి మగవాడి కంట్లో పడిందంటే అంతకన్నా వేరే అవమానం, నరకం ఉంటుందా? నేను భారత దేశంలో పుట్టి, హైందవ సంప్రదాయాన్ని జీర్ణించు కున్న మగువను కనక పడుతున్న బాధ కాబోలు. ఈ దేశంలో నీతి నియమాలకూ, మానాభిమానాలకూ ఆడదానికి పెట్టింది పేరు. ఆమె ప్రాణ సమాను డైన భర్త ఎదుటా, ప్రాణదానం చేసే వైద్యుని ఎదుటా తప్ప మరి ఎట్టి సామాన్య సంఘటనలోనూ వివస్త్ర అయి నిలబడదు. శరత్ సృష్టించిన ఏ స్త్రీ పాత్ర అయినా ఇలాంటి విషమ సమస్య ఎదుర్కొందా? ఎదుర్కొంటే ఏం చేసి ఉండేది? ఆలోచనా లహరుల్లో పడవలా ఉన్నాను.

నా బాధ కట్టుకున్న వాడికిగాని, కన్న వారికిగాని చెప్పలేనిది. నన్ను రగిలించే అగ్ని అది. రాధాకృష్ణ కళ్ళు లక్ష కళ్ళై నన్ను చుట్టు ముట్టినట్టుంది.

అదే ఘడియ, అదే స్పందన, అదే ఘటన! ఎంత తమాయించుకుందా మన్నా కుదరడం లేదు.

అయితే మరి రాధకృష్ణ కెలాగుందో?

ఇలా అనుకుంటూండగా బయట అరుగుమీద—"నేను రూమ్ వదిలేస్తున్నందుకు బాధపడు తున్నాను" అంటున్నాడు రాధాకృష్ణ.

ఉలిక్కిపడ్డాను. మేకులా దిగిం దా మాట నా హృదయంలో.

"మా వల్ల మీ కేమైనా ఇబ్బంది కలిగిందా?" మా వా రడిగారు.

చెప్పేస్తాడా?

పాపం! ఎంత అమాయకుడైనా అది చెప్పగలడా నా భర్తతో!

"అహా—అటువంటి దేమీ కాదు." రాధాకృష్ణ.

రాధాకృష్ణా! నాకు తెలుసు. సత్య హరిశ్చంద్రు డైనా ఈ విషయంలో అబద్ధ మాడవలసిందే. నువ్వు మామూలు మనిషివి.

"మరెందుకు గది ఖాళీ చేస్తున్నారు?" మా వారి ప్రశ్న.

పోనీ, నేను నిజం చెప్పనా?

ఎప్పుడూ సత్యమే పలుక మన్న సూత్రం ఒక్కోసారి ఎలా పేలవంగా తయారవుతుందో తెలుస్తూనే ఉంది.

"బాంకుకు మరింత దగ్గర్లో ఒక రూమ్ దొరికిందండి." తడుముకుంటూ అనేశాడు రాధాకృష్ణ.

నాకు నవ్వూ, ఏడు పూ ఒకేసారి వచ్చాయి.

ఆయన నిట్టూర్చి, "సరే, మీ ఇష్టం" అన్నారు ఇంక పొడిగించే ఉద్దేశం లేక.

ఊహుం— అతని ఇష్టప్రకారం వెళ్ళిపోతానంటే తరవాత జరిగే దేమిటో నాకు తెలుసు. నా నగ్న రూపం ఆ యౌవనుడి మనస్సులో చెరగని ముద్రపడి అతని భావాల్లో నా శీలానికి మాలిన్యం అంటు కుంటుంది.

కొంతకాలం తర్వాతనైనా ఎవరైనా తన ఆత్మీయుడితో ఈ సంగతి చెప్పుకుని నవ్వుకోక మానడు.

నా ప్రతి నవ్వూ అతని కెంతో అలజడిగా, ఆత్మ శాంతిని లేకుండా చేయడం వల్లనే కదా అతను గది మార్చుతున్నాడు? నా కళ్ళలో కళ్ళు పెట్టి చూడా లంటే మంచీ—మర్యాదా గలవాడికి సాధ్యమయ్యే పనేనా?

అతని గురించి నేనూ, నా గురించి అతనూ ఈ చిన్ని ఘటనతో ఎంతో దగ్గర అయిపోవడం అపచారం. హిందూ స్త్రీ పవిత్రతకే కళంకం. అది యాదృచ్ఛికమే అయినా, అలా అని సరిపెట్టు కోవడం ధీమా, నెత్తురూ ఉన్న మనుషులకు సాధ్యం కాదు.

కాదు. కానేకాదు. కనక—

అతనితో ఒకసారి తప్పకుండా మాట్లాడాలి. ఇద్దరమూ నిర్దోషులుగా, నిర్మలంగా, స్వచ్ఛందంగా బతకాలి. దానికి పరిష్కారం?

అతను గది మారడానికి ఒక్క రోజు మాత్రమే గడువు. వెళ్ళిపోయిన తరవాత జరిగే దేమిటి అనే కంటే వెళ్ళకముందే నేను ముందుకు వచ్చి సమస్యకు ఒక పరిష్కారం వెదకాలి.

# ఆమె నీడలు

ప్రేమ విరహపు ఎడారుల్లో
శయనించి శయనించి
కళ్ళలో నీరు ఇంకింది.
గుండె తుప్పు పట్టింది.
ఎండ మావుల వేట అయింది.

నింగి వెలి మబ్బులు
పరివేల తిరిగే
తెల్ల కొంగల బారుతో
వియ్యాన్ని కోరాయి.
మిన్నులు పడవోటుల మూలలో
అన్నీ వాలి కలిశాయి.

నదీ మాత ఒడ్డున
నవ్వుల హారాన్ని పెట్టి వెడలింది.
నురుగులదారతంరులుగా తేలింది.

వదిలో కొంగల బారు వాలింది
నీల నీరాల అధరాలపై
మందహాస రేఖ కనిపించింది.

ఆమెతో చాలసేపు మాట్లాడినాను.
నిరుపయోగ విషయాలే మాట్లాడినాను.
ఏమి మాట్లాడినానా అనేది కాదు ప్రశ్న
మాట్లాడుతుండడమే ఆహ్లాదాన్ని కొల్పింది
అర్థంలేని మాటలకే కావి ఉండినాను.

నీళ్ళలో చేపలు మౌనంగా ఉంటాయి.
భూమిపై జంతువులు అరుస్తుంటాయి.
గాలిలో పక్షులు పాడుతుంటాయి.
మానవుడిలో అన్నీ కలిసి ఉంటాయి.

తలితండ్రులు సంతానములో
తమ పోలికలను చూస్తూ ఉంటారు.
వారి నవ్వులలో నవ్వులను
పలుకులలో పలుకులను వింటూ ఉంటారు.

అధికార యంత్ర చక్రములో
ఒకడను.
దాని పరిభ్రమణములలో
పలిగియేపో పురుగులలో
ఒకడను.

రసికత లేని పాండిత్యము
నవ్యతను అధిక్షేపిస్తుంది.
వెడల్పును పోగొట్టుకొని
పదును పొందిన కత్తి
అన్నిటినీ చింపేస్తుంటుంది.

జోడించే శక్తి లేదు పదునుకు.
వేరు వేసే శక్తి మాత్రమే దానికి.
జిగురుకు కలిపే శక్తి మాత్రమే.

**— బెజవాడ గోపాలరెడ్డి**

నేను దొడ్డివేపు వంట వసారా అరుగు మీద
వేచి ఉండటం ప్రారంభించాను. అతను తన గది దొడ్డి తలుపు తెరిస్తే సరాసరి అతని కళ్ళు నా మీద పడాలి. ఎవరూ లేనప్పుడు అతనలా తారసిల్లితే ఏదో సాకుమీద మాటల్లో దింపితే తరవాత దాని కదే పరిష్కారం ప్రాప్తించవచ్చు.

అదేమిటో నేను బయట అరుగు మీద ఉన్నట్టు గమనించి కాబోలు, రాధాకృష్ణ తాను తెరిచిన తలుపు మళ్ళీ చటుక్కున మూసేసుకున్నాడు. నా అసంతృప్తికీ, నిరసానికీ అంతు లేదు.

ఆవేళ ఆదివారం. అతని బాంకుకు సెలవు. పొద్దుటి నుంచీ సామాను సర్దుకుంటున్న శబ్దం స్పష్టంగా వినబడుతూంది. ఇక అతను ఏ మధ్యాహ్నానికో, సాయంత్రానికో జండా ఎత్తేస్తాడు. సంకోచించి లాభం లేదు. సమయంకోసం చూడగా చూడగా దొరికింది. మా ఆయన ఎవరి దగ్గరకో పని ఉండి వెళ్ళారు. పిల్లలు తమ ఆటల్లో ఉన్నారు.

టేబుల్ గడియారం పన్నెండు చూపుతూంది. నా గుండె స్పందన కూడా దానిలాగానే నాకు తెలిసిపోతూంది.

రాధాకృష్ణ గది దొడ్డివేపున మూసే ఉంది,
ధైర్యంగా తలుపు తట్టాను.

"ఎవరూ?" అతని ప్రశ్న.

నేను పలకలేదు. నా కంఠస్వరం విని ఒకవేళ భయపడి తప్పించుకుంటాడనో, లేక నా క్కూడా మాట రాకనో?

మళ్ళీ తలుపు తట్టాను.

తలుపు తెరుచుకుంది.

ఎదురుగా పట్టె అండర్‌వేర్‌లో రాధాకృష్ణ.

నేను సిగ్గుపడిపోయాను ఈ చిత్రానికి.

అలా నేను తలుపు తడతా నన్నది అతని వూహకందని సంగతి. సరదాగా పిల్లలు అప్పుడప్పుడూ అలా తడుతూండే వారు. అతను అదే అనుకుని చటుక్కున పని తొందరలో తలుపు తీసే సరికి నేను.

రివ్వున వెనక్కి వెళ్ళి లుంగీ చుట్టుకుని, హేంగర్ కున్న చొక్కా తగిలించుకుంటూ వచ్చాడు.

అతనికి ముచ్చెమటలు పోశాయి.

"రూమ్ మార్చుతున్నారట?" నేనే అడిగాను.

"......"

"ఎందుకనేనా?" ఎంత ధైర్యం నాకు!

అతను షాక్ తిన్నాడు.

మౌనం.

రాత్రిలోంచి పగలూ, పగలులోంచి రాత్రీ జన్మిస్తున్నట్లు స్త్రీలోంచి పురుషుడూ, పురుషుడిలోంచి స్త్రీ రూపమెత్తి సృష్టిలో అపురూపంగా సాగిపోతున్నారు. రాత్రికి పగలు దూరం కాదు. పగలుకు రాత్రి దూరం కాదు. అలాంటప్పుడు రాధాకృష్ణకు నేనూ, నాకు రాధాకృష్ణ అంతే కదా?

మందహాసం చేశాను. అదతనికి అర్థం కాక నా ముఖంలోకి చూశాడు. ఆ అమాయకపు చూపులోంచి వాత్సల్యాన్ని తనివితీరా పొందాను.

నా నయనాలు ఏదో అనిర్వచనీయమైన పరవశంతో చెమ్మగిల్లాయి.

"చూడు, బాబూ! శిశువు మాతృ గర్భాన్ని ఛేదించుకుని ఈ భూమ్మీద పడే ఘడియ చాలా ఉత్కృష్టమైనది. ఆ ఘడియలో శిశువూ, మాతా పొందే పరవశం చాలా పవిత్రమైనది. ఆ శిశువే నువ్వనుకో. ఆ మాతనే నేననుకుంటాను. సరేనా?" అనేసి వెనక్కి తిరిగి తొందరగా వెళ్ళిపోయాను.

తరవాత ఒక గంటకు అతను పిలిచిన రిక్షా అవసరం లేదంటూ తిరిగి పంపించేయడం నేను వీధి కిటికీలోంచి చూశాను. ★